విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 13, నవంబర్ 2024

రైల్వే మజ్దూర్ యూనియన్ నాయకుడిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర-డోన్ : రైల్వే మజ్దూర్ యూనియన్ నాయకులు విజయ కృష్ణ పై దాడి చేసిన గుండాలపై కఠినం చర్యలు తీసుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు అన్నారు. రైల్వే యూనియన్ గుర్తింపు ఎన్నికల సందర్భంగా డోన్ పట్టణంలో రైల్వే మజ్దూర్ యూనియన్ నాయకులు కె.విజయ కృష్ణపై రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ నాయకులు చేసిన దాడిని నిరసిస్తూ మంగళవారం రైల్వే స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. సీపీఐ డోన్ పట్టణ కార్యదర్శి మోట రాముడు అధ్యక్షతన జరిగింది. ధర్నాను ఉద్దేశించి సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు మాట్లాడుతూ గత అనేక ఏళ్లుగా డోన్ ప్రాంతంలో ఒకే యూనియన్ గా ఉన్న రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ ఆగడాలకు వ్యతిరేకంగా 2017 నుండి ప్రారంభమైన రైల్వే మజ్దూర్ యూనియన్ ఎదుగుదలను సహించలేక రైల్వే సొసైటీ ఎన్నికల్లో మద్దూరు యూనియన్ నుండి ఎన్నికైన విజయకృష్ణపై భౌతిక దాడి చేయడానికి త్రీవంగా ఖండిస్తున్నామన్నారు. ప్రజాస్వామ్య పద్ధతుల్లో యూనియన్ నాయకులను పెట్టుకునే హక్కు ఎవరికైనా ఉందని, ఈ గుర్తింపు ఎన్నికల్లో ఓటమి భయంతోనే మజ్దూర్ యూనియన్ నాయకులపై దాడులకు పాల్పడడం ద్వారా ఉద్యోగులను భయభ్రాంతులకు గురి చేసే కుట్రలకు పాల్పడుతున్నారన్నారు. యూనియన్ సంఘ్ నాయకుల దౌర్జన్యాలకు అడ్డు కట్ట వేయాలని, ఉద్యోగుల యూనియన్ ఎన్నికల్లో బయటి వారి జోక్యం నిరోధించాలన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు మాట్లాడుతూ డోన్ రైల్వే జంక్షన్లో మజ్దూర్ యూనియన్ ఏర్పాటు చేయకముందే యూనియన్ ఏర్పాటు కాకుండా అనేక ఆటంకాలు సృష్టించారని ఆనతి కాలములోనే మజ్దూర్ యూనియన్ పట్ల ఉద్యోగుల్లో కార్మికుల్లో ఆదరణ పెరుగుతున్నందువలనే సహించలేని ఎంప్లాయిస్ సంఘ్ నాయకులు మర్రి రాఘవయ్య కుమారుడు, గోవిందరాజులు అనవసరంగా జోక్యం చేసుకొని మజ్దూర్ యూనియన్ నాయకులు కే విజయ కృష్ణ పై భౌతిక దాడి చేసి బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి.సుంకయ్య మాట్లా డుతూ సీపీఐ పుట్టి 50 ఏళ్లుగా కావస్తుందని అయితే కరుడుగట్టిన భూస్వామ్య పెత్తందార్లకు వ్యతిరేకంగా ఒక్క మనిషిని మరొక మనిషి శ్రమ దోపిడీ వ్యతిరేకంగా పోరాటం చేసిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీ ఉంది ఇలాంటి తరుణంలో ప్రజాస్వామ్య దేశంలో అనేక యూనియన్ సంఘాలు పెట్టుకునే హక్కు రాజ్యాంగంలో పొందు పరిచారన్నారు. డోన్ నియోజకవర్గంలోని ఏ ఒక్క రైల్వే ఎంప్లాయిస్ యూనియన్ పెట్టుకోకూడదని, చలాయిస్తే నీ తాటాకు చప్పట్లకు ఇక్కడ ఎవరు భయపడరని, రైల్వే మజ్దూర్ యూనియన్ సీపీఐ మద్దతు ఉంటుందన్నారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.రాధాకృష్ణ, సీపీఐ మండల కార్యదర్శి బి.నారాయణ, పట్టణ సహాయ శాఖ కార్యదర్శి రామ్మోహన్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు రణత్ యాదవ్, సూర్య ప్రతాప్, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి అబ్బాస్, మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి షమీం బేగం పాల్గొన్నారు

ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని 18న ఆందోళన

విశాలాంధ్ర గోస్పాడు/నంద్యాల అర్బన్: పేదలకు గ్రామాలలో 3 సెంట్లు, పట్టణాలలో 2 సెంట్లు ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని, ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షల చొప్పున మంజూరు చేయాలని కోరుతూ నవంబర్ 18న గ్రామ సచివాలయాల వద్ద చేపట్టే ఆందోళనను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్, గోస్పాడు సిపిఐ మండల కార్యదర్శి జి.హరినాథ్ పిలుపునిచ్చారు. మంగళవారం గోస్పాడులో జరిగిన సిపిఐ మండల సమితి ముఖ్యుల సమావేశంలో బాబా ఫకృద్దీన్ మాట్లాడుతూ రాష్ట్ర కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి ఇండ్ల స్థలాలు, ఇండ్లులేని నిరుపేదలకు పట్టణాలలో 2 సెంట్లు, గ్రామాలు 3సెంట్లు ఇస్తామని ఎన్నికల ముందు హామీ ఇవ్వడం జరిగిందని కానీ సోమవారం రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ప్రకటించిన గృహ నిర్మాణనికి కేవలం రూ.4013 కోట్లు ప్రకటించారని, ఇచ్చిన హామీలకు పెట్టిన బడ్జెట్‌కు చాలా తేడా ఉందని అన్నారు. ఈ నెల 18వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామ, వార్డు సచివాలయాల వద్ద పేదలతో వ్యక్తిగత అర్జీలు అందించి, జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మండల సహాయ కార్యదర్శి షేక్ జిలాని బాష, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు జి.లక్ష్మీదేవి, సిపిఐ మండల సమితి నాయకులు నాగరాజు, ఎస్.మౌలా, ఎస్.పాపన్న, జి.వెంకటేశులు పాల్గొన్నారు.

పోలీసులే అవమానిస్తున్నారు

విశాలాంధ్ర కొలిమిగుండ్ల: మహిళ న్యాయవాదిని అని కూడా చూడకుండా స్థానిక పోలీసులు దురుసుగా ప్రవర్తించడంతో పాటు అవమానిస్తున్నారని మహిళ న్యాయవాది తులసీశ్వరమ్మ ఆరోపించారు. స్థానిక పోలీస్ స్టేషన్‌కు వెళ్లగా తనకు ఎదురైన సమస్యపై మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ బయట ఆమె విలేకరుల సమావేశంలో తెలిపారు. ఉచిత న్యాయ సేవా సంస్థ ద్వారా పేదలకు, బడుగు బలహీన వర్గాలకు ఉచిత న్యాయ సేవలు అందిస్తున్నానని అందులో భాగంగా స్థానిక పోలీస్ స్టేషన్ సిఐని కలవడానికి బనగానపల్లె నుండి వచ్చానన్నారు. పోలీస్ స్టేషన్‌లోకి వెళ్ళగా అప్పటికే హెడ్ కానిస్టేబుల్ నరసింహయ్య వేరే పంచాయతీలో బిజీగా ఉన్నారని వేచి చూచినా అనంతరం తాను సిఐ రూమ్ లోకి వెళుతుండగా అడ్డుకున్నారని ఆరోపించారు. సీఐ కూడా తన ఛాంబర్‌లోకి తనను రానీయకుండా బయటికి వెళ్లేలా హెడ్ కానిస్టేబుల్‌కు చెప్పడంతో అతను దురుసుగా ప్రవర్తించాడని ఆరోపించారు. కేసు నమోదైన పేదవాళ్లు ఎవరైనా తమ తరుపున న్యాయవాదిని పెట్టుకోలేని పరిస్థితి ఉంటే న్యాయ సేవా సలహాలు అందించడానికి తాను ఉన్నానని విన్నవించడానికి వెళితే అవమానిస్తున్నారని తెలిపారు. తనలాంటి మహిళా న్యాయవాదికే స్థానిక పోలీస్ స్టేషన్లో ఇలాంటి పరిస్థితి ఎదురైతే సామాన్యులకు ఏమి న్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

అధ్యక్ష, కార్యదర్శులుగా బిచ్చయ్య, చంద్రశేఖర్

విశాలాంధ్ర - బనగానపల్లె: ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం బనగానపల్లి తాలూకా ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగింది. ఎన్నికల అధికారిగా నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు చంద్ర శేఖర్, సహాయ ఎలక్షన్ అధికారిగా సునీల్ కుమార్, ఎన్నికల పరిశీలకులుగా జిల్లా అధ్యక్షులు నాగేంద్రప్ప, జిల్లా ఉపాధ్యక్షులు ఫకృద్దీన్ వ్యవహరించినారు. మండల అధ్యక్షులుగా బిచ్చయ్య, కార్యదర్శిగా చంద్రశేఖర్, సహాధ్యక్షులుగా డా.సుజాత, కోశాధికారిగా నవీన్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా అనిల్ కుమార్, ఉపాధ్యక్షులుగా జయరాం నాయక్, పశు వైద్య శాఖ, ముక్తార్, హరినాథ్, షర్మిల, సురేష్ బాబు, అబ్దుల్ కలీం, సంయుక్త కార్యదర్శులుగా నాగ సురేంద్ర బాబు, కమల హాసన్, చరణ్, ఈశ్వర ప్రసాద్, అబ్దుల్ రహీం ఏకగ్రీ వంగా ఎన్నికయ్యారు.

జియో ట్యాగింగ్‌పై ఎంపీడీవో పరిశీలన

విశాలాంధ్ర - వెలుగోడు: మండల అభివృద్ధి అధికారి మధుసూదన రెడ్డి మంగళవారము వెలుగోడులోని 1 నుండి 5 గ్రామ సచివాలయములను తనిఖీ చేయడం జరిగింది. అందులో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన జియో ట్యాగింగ్, ఎన్పీసీఐ స్కీంలను గురించి చర్చించి పై తెలిపిన స్కీములను వేగవంతంగా చేయవలసిందిగా సచివాలయ ఉద్యోగులకు సూచించడం జరిగింది. వారు చేస్తున్న జియో ట్యాగింగ్ సర్వేను ఎంపీడీవో పరిశీలించడం జరిగింది.

మహిళల చదువుతూనే సమాజ అభివృద్ధి

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : మహిళల చదువుతూనే సమాజ అభివృద్ధి జరుగుతుందని జిల్లా నోడల్ అధికారి భాస్కర్ రెడ్డి, ఎంపీడీవో సుబ్రహ్మణ్యం, ఎంఈఓ బాలాజీ నాయక్, ఏపీవో ఉమామహేశ్వరమ్మ లు అన్నారు. సోమవారం పట్టణంలోని వెలుగు కార్యాలయంలో ఉల్లాస్ ప్రోగ్రాం గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా ఉల్లాస్ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో సిసి, అకౌంటెంట్, వాలంటీర్స్, తదితరులు పాల్గొన్నారు.

57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల పోస్టర్ విడుదల

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : ఈ నెల 14 నుండి 20 వరకు జిల్లాలోని అన్ని శాఖా గ్రంథాలయాల నందు జరిగే గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయండని జిల్లా విద్యాశాఖాధికారి జనార్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రతి రోజు వారి కార్యక్రమాలు ఉంటాయని, వాటి విజయవంతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు, ఉపాధ్యాయులు అందరూ పాల్గొని కోరారు.

రైల్వే ఉద్యోగి విజయ్ కృష్ణపై దాడి

విశాలాంధ్ర-డోన్ : రైల్వే ఉద్యోగి విజయ్ కృష్ణ పై దాడి జరిగింది. సోమవారం రాత్రి అయనపై ఇద్దరు వ్యక్తులు దాడి చేసినట్లు తెలుస్తోంది.డోన్ రైల్వే కార్మికుల యూనియన్ ఎన్నికల్లో మర్రి రాఘవయ్య యూనియన్ వ్యతిరేకంగా పని చేస్తున్నాడనే నేపంతో ఓర్చుకోలేక డోన్‌లో రైల్వే సంఘ్ తప్ప ఇతర ఉద్యోగులు ఎవరు ఉండకూడదని రైల్వే మజ్దూర్ యూనియన్ తరపున మద్దతుగా ఉన్నాడని విజయ్ కృష్ణ దాడి జరిగింది. విజయ్ కృష్ణ ఇంటి దగ్గర ఉండగా దాడి చేశారు. అనంతరం ఆయనను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.విజయ్ కృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు తెలిపారు.

హత్యాయత్నం కేసు నమోదు చేయాలి : విజయ్ కృష్ణపై దాడి చేసిన వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు రాధాకృష్ణ, మండల, పట్టణ కార్యదర్శులు బి.నారాయణ మోట రాముడు, పృధ్వి కుమార్.డోన్ ప్రభుత్వాసుపత్రిలో సోమవారం రాత్రి పరామర్శించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ డోన్‌లో ఒకే ఒక యూనియన్ రైల్వే సంఘ్ మాత్రమే ఉండాలన్న అని నిరంకుశ ఆధ్వర్యంలో ఏ యూనియన్ వ్యతిరేకంగా ఉండకూడదని ప్రశ్నించకూడదని, ఇతర ఉద్యోగ సంఘాల యూనియన్ల పైన ఇలాంటి భౌతిక దారులు పాల్పడడం హేయమైన చర్య వారు అన్నారు. జాతీయస్థాయిలో నాయకత్వం వహిస్తున్న మర్రి రాఘవయ్యకు మంచి పేరు ఉంది కానీ ఆయన కుమారుడు మర్రి గోవిందరాజులు ఉద్యోగుల పట్ల ఇలాంటి రౌడీయిజం చేయడం మానుకోవాలని సీపీఐ నాయకులు హితువు పలికారు. ఇలాంటి సంఘటనలు పునరావృతమైతే మర్రి గోవిందా రాజులకు సరైన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. రైల్వే ట్రాక్ మెన్ విజయ్ కృష్ణ పైన దాడి చేసిన మర్రి గోవిందరాజులు అతని అనుచరుల మీద అత్యాయత్నం కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు.

జిల్లా మహాసభను జయప్రదం చేయండి : ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్: మండల ఏఐఎస్ఎఫ్ నూతన కమిటీని ఆత్మకూరు సిపిఐ కార్యదర్శి టి.ప్రతాప్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ధనుంజయ్, జిల్లా కోశాధికారి సురేష్, జిల్లా సహాయ కార్యదర్శి ఎర్రిస్వామిలు ప్రకటించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ధనుంజయ్ మాట్లాడుతూ ఈనెల 14న పట్టణంలో ఏఐఎస్ఎఫ్ నంద్యాల జిల్లా ప్రథమ మహాసభలను ఘనంగా నిర్వహించుకో బోతున్నామని వారు తెలిపారు. జిల్లా ప్రథమ మహాసభలో జిల్లా విద్యారంగం అభివృద్ధిపై చర్చించుకుని ప్రభుత్వ విద్యాలయాలను నెలకొల్పడానికి, జిల్లాలో సొంత భవనాలు లేనటువంటి హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించి ఇవ్వాలన్నారు. పట్టణంలో ఈనెల 14వ తేదీన జరగబోయే ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన మహాసభకు వేలాదిగా విద్యార్థిని విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. మండల ఏఐఎస్ఎఫ్ అధ్యక్ష కార్యదర్శులుగా నవీన్ గౌడ్, శివశంకర్‌లతో పాటు 7 మంది విద్యార్థి నాయకులతో ఆత్మకూరు మండలం ఏఐఎస్ఎఫ్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ఏఐఎస్ఎఫ్ నాయకులు అశోక్, మల్లికార్జున, పౌల్ రాజ్, శివ, మధుసూదన్, వంశీ, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదల కోసం జరిగే ధర్నాను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - బనగానపల్లె : ఈనెల 18న ఇల్లు లేని నిరుపేదల కోసం జరిగే ధర్నాను జయప్రదం చేయాలని భారత్ కమ్యూనిస్టు పార్టీ నాయకులు, రైతు సంఘం నాయకులు పిలుపునిచ్చారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో సిపిఐ మండల కార్యదర్శి సుబ్బారెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగినది. ఈ సమావేశంలో జిల్లా సమితి సభ్యులు సిపిఐ సీనియర్ నాయకులు సంజీవులు నంద్యాల జిల్లా ప్రజానాట్యమండలి కార్యదర్శి శివయ్య, నంద్యాల జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి డి.శివ బాలకృష్ణ హాజరు కావడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు ఇల్లు లేని నిరుపేదలకు ఇస్తామని హామీ ఇచ్చిందని ఆ హామీని నెరవేర్చాలని అలాగే, సూపర్ సిక్స్ పథకాలు వెంటనే అమలు చేయాలని లేదంటే సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. దీనిలో భాగంగా సిపిఐ, రైతు సంఘం రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా ఈనెల 18వ తారీఖున ఇల్లు లేని నిరుపేదల కోసం సచివాలయాల దగ్గర ధర్నా, నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లులేని ప్రతినిరుపేదలు పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు. అనంతరం కరపత్రాలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు కుల్లాయి స్వామి, బాల సంజీవులు, మున్ని, అనూష తదితరులు పాల్గొంటున్నారు.

జియోట్యాగింగ్ వేగవంతం చేయండి

విశాలాంధ్ర - చాగలమర్రి: సచివాలయాల పరధిలోని గృహాలకు జియో ట్యాగింగ్ వేగవంతం చేయాలని గ్రామ,వార్డు సచివాలయాల జిల్లా ఇన్‌చార్జ్, డివిజనల్ అభివృద్ధి అధికారి శివారెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయితీ కారదర్శులు, సచివాలయాల వెల్ఫేర్ సహాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆయా సచివాలయాల పరధిలో 18 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరికి బ్యాంకు ఖాతాను ఆధార్‌తో అనుసంధానం చేస్తూ నేషనల్ పేమెంట్స్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిఐసి) లింక్ చేయాలన్నారు. జియోట్యాగింగ్ కు సంబంధించి ఏ సచివాలయ సిబ్బందికి మినహాయింపు లేదని ప్రతి ఒక్కరూ తమకు కేటాయించిన క్లస్టర్ పరధిలోని హౌస్‌హెల్డ్‌లో పై రెండు పూర్తి చేయాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈ నెల 15 తేది నాటికి హౌస్ హెల్డింగ్ జియోట్యాగింగ్ పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, పంచాయితీ కారదర్సులు, సచివాలయాల వెల్ఫేర్ సహాయకులు పాల్గొన్నారు.

సొంత నిధులతో పింఛన్ అందించిన ఇందిరమ్మ

విశాలాంధ్ర - బనగానపల్లె : మండల పరిధిలోని చెరువుపల్లె గ్రామంకు చెందిన చాకలి పుల్లమ్మ కొడుకు చాకలి సుబ్బారాయుడు మతిస్థిమితం లేక అనారోగ్యంతో బాధ పడుతున్నారు. ఈయనకు మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరరెడ్డి సొంత నిధులతో ప్రతినెల రూ.3 వేల పింఛన్ అందిస్తున్నారు. అందులో భాగంగా చాకలి పుల్లమ్మకు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి నివాసంలో బీసీ ఇందిరా రెడ్డి పింఛన్ అందజేశారు.

23న నీటి సంఘం ఎన్నికలు

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ఈ నెల 23న సాగు నీటి సంఘం ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ పుష్ప కుమారి తెలిపారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో మంగళ వారం ఆమె మాట్లాడుతూ సాగునీటి సంఘాల ఎన్నికల సందర్భంగా ఓటరు జాబితాలను సరి చూసుకోవాలని తహశీల్దార్ పిలుపునిచ్చారు. 23న మండల పరిధిలోని కేసి కెనాల్, తెలుగు గంగ, చెరువు ఆయకట్టు రైతులకు సంబంధించిన సాగునీటి సంఘాల ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ పుష్పకుమారి తెలియజేసారు. సాగునీటి సంఘం ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితాలను గ్రామ సచివాలయాలు, పంచాయతీ కార్యాలయాల వద్ద అందుబాటులో ఉంచామన్నారు.

బీసీ ఇందిరమ్మను కలిసిన సీఐ

విశాలాంధ్ర - బనగానపల్లె: మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి నివాసంలో టౌన్ నూతన సిఐగా బాధ్యతలు చేపట్టిన సీఐ ప్రవీణ్ కుమార్ రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరమ్మను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందించారు. ఈ సందర్భంగా బీసీ ఇందిరమ్మ మాట్లాడుతూ శాంతిభద్రలో పరిరక్షణకు నిష్పక్ష పాతంగా పనిచేయాలని సూచించారు.

నిర్మాణ పనులు శరవేగంగా పూర్తి చేయండి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాలలో శంకుస్థాపన చేసిన 1026 సిసి రోడ్ల నిర్మాణ పనులు శరవేగంగా పూర్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పంచాయతీరాజ్ ఇంజనీర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో సిసి రోడ్ల నిర్మాణ పనులపై ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు నిర్వహించిన అవగాహన సదస్సులో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పంచాయతీరాజ్ ఎస్ఈ నాగరాజు, ఈఈ రఘురామిరెడ్డి, డిఈ, ఏఈలు, సచివాల ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు జిల్లాలో 1023 సీసీ రోడ్లు, 3 బీటీ రోడ్లను దాదాపు రూ.86 కోట్లతో నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన నిర్మాణ పనులు శరవేగంగా పూర్తి చేసేందుకు పంచాయతీరాజ్ సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. సిమెంట్ రోడ్ల నిర్మాణాల పనుల్లో మెరుగైన ఫలితాలు సాధించాలన్నారు.

వెండి నాగ పడిగే వితరణ

విశాలాంధ్ర-పాణ్యం : ప్రముఖ శైవ క్షేత్రం మండల పరిధిలోని ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి సోమవారం వెండి నాగపడిగే వితరణ చేయడం జరిగిందని ఆలయ ఈవో రామకృష్ణ తెలిపారు. ఈవో రామకృష్ణ మాట్లాడుతూ కర్నూలు పట్టణానికి చెందిన రాఘవేంద్ర రాధా జ్యోతి కుమారుడు ధీరజ్ కృష్ణ వారి కుటుంబ సభ్యులు వారికి స్వామి వారు ఇంటి ఇలవేల్పు కావడంతో మొక్కుబడిగా 625 గ్రాముల వెండి నాగపడిగే వితరణ చేయడం జరిగిందన్నారు. వారికి ఆలయ మర్యాదలతో అభిషేకం, అర్చనలు, విశేష పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థ ప్రసాదములు అర్చకులు అందజేశారు. ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

కిసాన్ సభ యాప్ రైతులకు ఉపయోగకరం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : కిసాన్ సభ యాప్ రైతులకు ఉపయోగకరమని టిడిపి రాష్ట్ర నాయకులు ఎన్ఎండి ఫయాజ్ అన్నారు. నంద్యాల పట్టణం నూనెపల్లె ఓవర్ బ్రిడ్జి దగ్గర కిసాన్ సభ జిల్లా కార్యాలయాన్ని టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి (ఏడిఏ) రాజశేఖర్, ఏఓ మురళీకృష్ణ, ఎస్ఎస్ మాన్ పవర్ సర్వీసెస్ సీఈవో బొద్ద శీను, రీజనల్ ఇన్చార్జ్ ముతాహర్ సుల్తానా, నంద్యాల జిల్లా ఇంచార్జ్ ఎంవి నాయక్, జి.వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫయాజ్ మాట్లాడుతూ కిసాన్ సభ ప్రాజెక్ట్ సిఎస్ఐఆర్ ద్వారా అప్రూవల్ పొందిన రైతులకు ఎంతో ఉపయోగకరమని, రైతులకు గిట్టుబాటు ధర సబ్సిడీ ఎరువులు మండి డీలర్లు రవాణా సర్వీసులో కిసాన్ సభ యాప్‌లో ఉంటాయని తెలిపారు. రైతులు తమ పంటను వృధా అవ్వకుండా సమయానికి మార్కెట్ కి తీసుకు వెళ్లడానికి ఈ యాప్ చాలా ఉపయోగపడుతుందన్నారు.

రైతన్నకు అందని పెట్టుబడి సాయం



విశాలాంధ్ర-కోవెలకుంట్ల: కూటమి ప్రభుత్వం ఏర్పడి అయిదు నెలలు గడుస్తున్న రైతుకు అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు ఇస్తామన్నా రూ.20 వేల ఇవ్వలేదని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.సోమన్న, జిల్లా సమితి సభ్యులు ఎ.సుబ్బారెడ్డి అన్నారు. కనీసం రబీకైనా రైతన్నలకు పంటసాయం అందించాలని అన్నారు. వ్యవసాయ విత్తనాలకు పొలం పిలుస్తుంది రైతు భరోసా కేంద్రాలకు ఉద్యన పంటలకు కేటాయించిన బడ్జెట్లను సక్రమంగా అమలు చేసే విధంగా అధికారులపై ఒత్తిడి తేవాలన్నారు. శతాబ్దాల కాలం నాటి కేసికెనాల్ ఆయకట్టును పూడిక తీసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఎస్సార్ బీసీ కాలువలను అదేవిధంగా తెలుగు గంగ లను పూడికలు తీసి చివరి ఆయకట్టు రైతులకు నీరు అందే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో శేఖరు, శివ నరేష్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై శిక్షణ

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : మండలంలోని గ్రామపంచాయతీల అభివృద్ధి ప్రణాళికలో భాగంగా ఈనెల 13న మండల పరిషత్ సమావేశ భవనంలో ఒక్కరోజు శిక్షణా తరగతులు నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో మహబూబ్ ఖాన్ తెలిపారు. మంగళవారం స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ 2025-2026 ఆర్థిక సంవత్సరమునకు గ్రామ పంచాయితీ అభివృద్ధి ప్రణాళికలు చేయు నిమిత్తం ఒక్కరోజు జరిగే శిక్షణ తరగతులకు మండల స్థాయి అధికారులు, సర్పంచులు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, ప్రతి గ్రామ ఐక్య సంఘం సభ్యులు, డిజిటల్ అసిస్టెంట్లు హాజరు కావాలన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో..

ఇక్కడి పర్యాటకానికి గ్రహణం వీడేనా..

- మందుబాబులకు అడ్డాగా మారిన పర్యాటక భవనం
- పర్యాటక భవనానికి భద్రత చర్యలు శూన్యం
- ధ్వంసమైన కిటికీ అద్దాలు, తలుపులు

విశాలాంధ్ర- అవుకు: అవుకు జలాశయం వద్ద ఏర్పాటుచేసిన బోటింగ్, రెస్టారెంట్‌కు గ్రహణం వీడి జలాశయంలో జలవిహారానికి మోక్షం ఎప్పుడు కలుగుతుందో అని పర్యాటకులు అంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి, అవుకు జలాశయం వద్ద ఏర్పాటుచేసిన బోటింగ్ క్లబ్ రివర్ వ్యూ రెస్టారెంట్ ఆకతాయిలకు అడ్డాగా మారి అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారింది. నాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జలాశయాల వద్ద నిద్ర కార్యక్రమంలో భాగంగా అవుకు జలాశయం వద్ద బస చేశారు. నాటి ఎమ్మెల్యే ప్రస్తుత రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసి జనార్దన్ రెడ్డి కోరిక మేరకు స్పందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అవుకు జలాశయంలో బోటింగ్ ఏర్పాటుకు హామీ ఇచ్చారు. అనంతరం రూ.1.75 కోట్లలతో రెస్టారెంట్, బోటింగ్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రారంభింపబడిన బోటింగ్, రెస్టారెంట్ పర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంది. సమీపంలోనే ప్రపంచ ప్రసిద్ధిగాంచిన బెలూమ్ గుహలు ఉండడంతో పర్యాటకుల సంఖ్య రోజురోజుకు పెరిగిపోయింది. గత సంవత్సరం మే నెలలో జరిగిన బోటు ప్రమాదంలో ముగ్గురు పర్యాట కులు మరణిం చడంతో నాటి నుండి నేటి వరకు బోటింగ్, రెస్టారెంట్ ను మూసి వేయడం జరిగింది.

రెస్టారెంట్‌కు భద్రతా లోపం: ప్రమాదం జరిగిన నాటినుండి బోటింగ్‌ను, రెస్టారెంట్‌ను మూసివేయడంతో అక్కడ రెస్టారెంట్ భద్రతను అధికారులు గాలికి వదిలేశారు. ఇదే అదునుగా భావించిన ఆకతాయిలు, మందుబాబులు రెస్టారెంట్‌ను అడ్డాగా చేసుకొని అసాంఘిక కార్యకలాపాలకు తెర లేపారు. రెస్టారెంట్‌లోని కిటికీ, వాకిళ్లకు ఉన్న అద్దాలను ఆకతాయిలు ధ్వంసం చేశారు. కరెంటు సామాన్లను కూడా అపహరించారు. ఎంతో విలువైన సామానులు ధ్వంసం కావడంతో లక్షలాది రూపాయల ప్రజాధనం వృధా అవుతుందని పర్యాట కులు పేర్కొంటు న్నారు. త్వరలోనే అధికారులు స్పందించి అవుకు జలాశయంలో జల విహారాన్ని తిరిగి ప్రారంభించాలని పర్యాటకులు పేర్కొంటున్నారు.

బోటింగ్ నిర్వహణ కార్పొరేషన్‌కు అప్పగించాలి - కార్పొరేషన్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు రామకృష్ణ : అవుకు జలాశయం వద్ద ఏర్పాటుచేసిన బోటింగ్, రెస్టారెంట్‌ను టూరిజం కార్పొరేషన్‌కు అప్పగించాలని కార్పొరేషన్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు రామకృష్ణ అన్నారు. జిల్లాలోని పర్యాటక శాఖ పరిధిలో ఉన్న అన్నింటిని కార్పొరేషన్ నిర్వహిస్తుందని అవుకు జలా శయం వద్ద ఏర్పాటుచేసిన బోటింగ్ రెస్టారెంట్ ప్రైవేట్ వ్యక్తులకు కేటాయిం చడం జరిగిందని అన్నారు. బోటింగ్, రెస్టారెంట్‌ను కార్పొరేషన్‌కు అప్పగిం చడం వలన యువతకు ఉద్యోగ అవకాశాలు కలుగుతాయని అన్నారు. ఈ విషయాన్ని నంద్యాల కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని అన్నారు.

సిబ్బంది కొరత - డీటీవో సత్యనారాయణ : జలాశయం వద్ద ఏర్పాటు చేసిన రెస్టారెంట్‌లో కిటికీలు, వాకిళ్ల అద్దాలు ధ్వంసమైన మాట వాస్తవమేనని సిబ్బంది కొరత కారణంగా అక్కడ ఎలాంటి సెక్యూరిటీని నియమించ లేదని జిల్లా పర్యాటక శాఖ అధికారి సత్యనారాయణ అన్నారు. అద్దాల ధ్వంసం అయిన సమాచారం ఉన్నతాధికారులకు తెలిపామని అన్నారు.

మండలానికే గర్వకారణం - ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు, నాగేంద్ర కుమార్ : అవుకు

జలాశయం వద్ద ఏర్పాటుచేసిన బోటింగ్, రెస్టారెంట్ అవుకు మండలానికే గర్వకారణం. ఈ బోటింగ్ వలన అవుకు ప్రాంతానికి పర్యాటకుల సంఖ్య ఎక్కువగా ఉంటుంది. తద్వారా వ్యాపారాలు అభివృద్ధి చెందాయి. కుటుంబ సభ్యులతో చిన్న పిల్లలతో జలాశయం వద్ద సరదాగా గడిపే వాళ్ళం. జలవిహారాన్ని తిరిగి ప్రారంభించాలి.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 13, నవంబర్ 2024

ఈ నెల 18న సచివాలయాల వద్ద ఆందోళన : సీపీఐ

విశాలాంధ్ర - కర్నూలు సిటీ: అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ నగరపాలకలోని వార్డు సచివాలయాల వద్ద ఈనెల 18న చేపట్టిన ఆందోళనను జయప్రదం చేయాలని సిపిఐ నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయంలోని కర్నూలు నగర సమితి సమావేశం సహాయ కార్యదర్శి జి చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో సిపిఐ సీనియర్ నాయకులు కె.జగన్నాథం, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మునెప్ప, నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర సమితి పిలుపుమేరకు ఈనెల 18వ తేదీన ఇంటి స్థలం లేని వారితో అర్జీలు స్వీకరించి సచివాలయాల వద్ద ధర్నా చేపట్టినట్లు వెల్లడించారు. పేదలకు పట్టణ, నగరాలలో 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతాలలో 3 సెంట్ల స్థలము ఇస్తామని ఆనాడు ఎన్నికల ప్రచారంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. పేదలు నివసిస్తున్న ప్రాంతాలలో పర్యటించి స్థలాలులేని వారిని గుర్తించి ఈనెల 18న సచివాలయల వద్దకు తీసుకురావాలని వారు పార్టీ కార్యకర్తలు సూచించారు. ఏపీ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి శ్రావణి,నగర సహాయ కార్య దర్శులు డి.శ్రీనివాసరావు, సి.మహేష్, గోవిందా, సభ్యులు నాగరాజు, ఈశ్వర్, నల్లన్న, బీసన్న, వెంకటేష్, అన్వర్, గణేష్, కిట్టు, రాము, నాగరాజు, అంజి, కుమార్, బాబయ్య, నీలకంత, రామాంజి గౌడ్, రజియా, అమీనాభి, శైలజ, సులోచనమ్మ, వెంకటేశ్వరమ్మ, మునెమ్మ, నాగేంద్రమ్మ, రహంతుల్లా, రామచంద్ర, రాజేష్, శీను పాల్గొన్నారు.

సహకార వారోత్సవాలు విజయవంతంగా నిర్వహించండి

విశాలాంధ్ర బ్యూరో-కర్నూలు: జిల్లాలో 71వ అఖిలభారత సహకార వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాష సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్‌లో 71వ అఖిలభారత సహకార వారోత్సవాలు వాల్ పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 71వ అఖిలభారత సహకార వారోత్సవాలు నవంబర్ 14 నుండి 20వ తారీకు వరకు నిర్వహించుకుంటున్నామన్నారు. వికసిత్ భారత్ నిర్మాణంలో సహకార సంఘాల పాత్ర ఎంతో ముఖ్యమన్నారు. జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య, డిసిఓ రామాంజనేయులు, సీఈవో విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కదం తొక్కిన విద్యార్థి లోకం

విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు

విశాలాంధ్ర- ఆదోని : శాస్త్రీయ విద్యా విధానం అమలు చేయాలని, విశాఖ ఉక్కు- ఆంధ్రుల హక్కు అని ఆదోని పట్టణంలో విద్యార్థిని, విద్యార్థులు కదం తొక్కారు. ఏఐఎస్ఎఫ్ 30వ జిల్లా మహాసభ సందర్భంగా మంగళ వారం ఆర్ అండ్ బీ అతిథి గృహం నుండి కంట్రోల్ రూమ్ సర్కిల్, చందా సాహెబ్ దర్గా, కోట్ల సర్కిల్ మీదుగా రెడ్డీస్ హాస్టల్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. 30వ జిల్లా మహాసభ సందర్భంగా ప్రదర్శనలో అగ్రభాగాన బాలికల చేత ఏఐఎస్ఎఫ్ 30 పతాకాలను చేతపట్టి నిలిచారు. ప్రదర్శనలో ఏఐఎస్ఎఫ్ జాతీయ మాజీ ఉపాధ్యక్షుడు ఈశ్వరయ్య, రాష్ట్ర అధ్యక్షుడు జాన్సన్‌బాబు, ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెనిన్‌బాబు, సీపీఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సోమన్న, జిల్లా కార్యదర్శి సాబీర్ బాష, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుల్లాయి స్వామి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అజయ్‌బాబు, పట్టణ, మండల కార్యదర్శులు సుదర్శన్, కల్లు బావి రాజు, ఏఐఎస్ఎఫ్ నాయకులు శ్రీరంగడు, రంగస్వామి, శరత్‌కుమార్, జయ చంద్ర, థామస్, శ్రీకాంత్, అల్తాఫ్, దస్తగిరి, వీరేష్, లింగప్పయాదవ్, జిల్లా నలుమూలల ఏఐఎస్ఎఫ్ నాయకులు, విద్యార్థిని, విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సోమన్న అధ్యతక్షన జరిగిన సభలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మచంద్రయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య మాట్లాడుతూ దేశంలో విద్యారంగం అనేక సమస్యలు ఎదుర్కొంటోందని, విద్యా ప్రైవేటి కరణకు వ్యతిరేకంగా ఏఐఎస్ఎఫ్ పోరా టాలు మరింత ఉధృతం చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెనిన్‌బాబు మాట్లాడుతూ మహిళలు, బాలికలపై జరుగుతున్న అత్యాచారాలను అడ్డుకునేందుకు ఏఐఎస్ఎఫ్ అగ్రభాగాన వుందన్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటాలు చేయాల్సిన అవసరం వుందని, నాడు 32మంది ప్రాణాలర్పించి విశాఖ ఉక్కును సాధించారన్నారు. కర్నూలు జిల్లా సమగ్రాభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహాసభ ఆహ్వాన సంఘం కార్యదర్శి సాబీర్‌బాష, ఆహ్వాన సంఘం అధ్యక్షుడు నరసింహమూర్తి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి శ్రీరాములు, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుల్లాయి స్వామి, ఎస్‌టియు రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ వీరేంద్ర, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అజయ్‌బాబు, సీనియర్ నాయకులు లక్ష్మీరెడ్డి, మండల కార్యదర్శి కల్లుబావి రాజు, పట్టణ కార్యదర్శి సుదర్శన్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్స్ శరత్‌కుమార్, రంగస్వామి, అల్తాఫ్, విజయేంద్ర, థామస్, శ్రీకాంత్, వీరేష్, శ్రీరంగ తదితరులు పాల్గొన్నారు.

కాలనీల్లో సమస్యల పరిష్కారానికి చర్యలు

విశాలాంధ్ర - కర్నూలు సిటీ: నగరంలో వివిధ కాలనీల్లో పేరుకుపోయిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు అన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి వచ్చిన ఆయా సమస్యల ప్రదేశాలను, పలు కాలనీల్లో చేపట్టిన అభివృద్ధి పనులను మంగళవారం కమిషనర్ అధికారులతో కలిసి పరిశీలించారు. గీతా నగర్, మురాహరి నగర్, నిర్మల్ నగర్, ధనలక్ష్మి నగర్, గురురాఘవేంద్ర, సుంకేసుల రోడ్డు, చెక్‌పోస్ట్ తదితర ప్రాంతాల్లో కమిషనర్ విస్తృతంగా పర్యటించారు. రహదారులు అధ్వాన్నంగా ఉన్నాయని, మురుగు కాలువలు లేవని, తాగునీటి సరఫరా సక్రమంగా రావడం లేదని ఆయా కాలనీల స్థానికులు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. అత్యవసర సమస్యలను వెంటనే పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో ఆరోగ్యధికారి డా. కె.విశ్వేశ్వర రెడ్డి, డిఈఈ క్రిష్ణలత, ఏఈ భానుప్రకాష్, శానిటేషన్ ఇంస్పెక్టర్ మునిస్వామిలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్గానిక్ వస్తువుల కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర - కోడుమూరు : పట్టణంలో మోడీ కేర్ ఆర్గానిక్ నిత్యవసర సరుకులు,వస్తువుల కేంద్రాన్ని ప్రారంభించారు. మంగళవారం పట్టణంలోని స్థానిక పరప్ప కాంప్లెక్స్ గ్రౌండ్ ఫ్లోర్ నందు మోడీ కేర్ నిర్వాహకులు ఎం.వెంకటరాజమ్మ,ఎం మధు సూదన్ నాయుడుల ఆధ్వర్యంలో మండలంలోని ప్రజల సౌకర్యం కోసం ఏర్పాటుచేసిన ఆర్గానిక్ వస్తువుల కేంద్రాన్ని గ్రామ మాజీ ఉపసర్పంచ్ ప్రవీణ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మోడీ కేర్ నిర్వాహకులు మధుసూదన్ నాయుడు మాట్లాడుతూ మండలంలోని ప్రజలకు ఆరోగ్యవంతమైన నాణ్యమైన నిత్యవసర సరుకుల తోపాటు అన్ని రకాల వస్తువులను అందుబాటులోకి తెచ్చినట్లు చెప్పారు.గ్రామ సర్పంచ్ భాగ్యరత్న, మాజీ సర్పంచ్ సిబి లత, ఎమ్మార్పీఎస్ నాయకులు ఆంధ్రయ్య, టిడిపి సీని యర్ నాయకులు హేమాద్రిరెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షుడు మధు సూదన్ రెడ్డి,శ్రీ లక్ష్మీవెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ అధ్యక్షుడు ఎద్దుల మహేశ్వ రరెడ్డి,వైసిపి మండల కన్వీనర్ రమేష్ నాయుడు తదితర ప్రముఖులు మోడీ కేర్ డిస్ట్రిబ్యూషన్ పాయింట్ సందర్శించి మండల ప్రజలకు ఆర్గానిక్ వస్తువులు అందుబాటులోకి తెచ్చినందుకు అభినందించారు. ఈ కార్యక్రమంలో మద్దిలేటి నాయుడు, యోగేశ్వర నాయుడు, చెన్నకేశవ నాయుడు పాల్గొన్నారు.

యురేనియం తవ్వకాలను ఆపివేయాలంటూ ఆదేశాలు

విశాలాంధ్ర - బ్యూరో కర్నూలు: కప్పట్రాళ్ల రిజర్వు ఫారెస్ట్‌లో యురేనియం లభ్యత, పరిశోధన కోసం బోర్ల తవ్వకాల ప్రక్రియను ఆపివేయాలని సీఎం చంద్రబాబు నాయుడు అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సీఎం ఆదేశాల మేరకు ఇక మీదట కప్పట్రాళ్ల రిజర్వు ఫారెస్ట్‌లో యురే నియం బోర్ల తవ్వకాల అంశానికి సంబంధించి ఎలాంటి ప్రక్రియ కొనసాగ దని కలెక్టర్ తెలిపారు. ప్రజలు ఎలాంటి భయాందోళనలు చెందవద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

గ్రామ పంచాయతీ అభివృద్ధిపై

విశాలాంధ్ర - జిల్లా పరిషత్ : గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక 2025-26పై కర్నూలు జడ్పీ సీఈఓ సూచిక మేరకు కర్నూలు మండలంలోని అధికారులకు, ఈ నెల 13న, ప్రజా ప్రతినిధులుకు 14న శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తునట్లు కర్నూలు ఎంపీడీఓ రఘునాథ్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. నేడు జరిగే శిక్షణకు మండల ఇంజనీరింగ్ అధికారి, సహాయ కార్య నిర్వాహక ఇంజనీరు, పశువైద్యాధికారి, వైద్యాధికారి, ఇ, తాండ్రపాడు ప్రాథమిక ఆరోగ్యం, మండల వ్యవసాయ అధికారి, పంచాయతీ కార్యదర్శులు హాజరుకావాలన్నారు. 14న మండల పరిషత్తు అధ్యకులు, జెడ్‌పిజిటిసి సభ్యులు, గ్రామ పంచాయతీ సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, గ్రామ ఐక్య సంఘం అధ్యక్షులు హాజరు అవుతారన్నారు. మండల పరిషత్తు సమావేశము హాలు నందు శిక్షణ నిర్వహిస్తునట్లు తెలిపారు.

ప్రతిభ చాటిన బురాన్ దొడ్డి విద్యార్థిని

విశాలాంధ్ర - సి.బెళగల్ : జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా స్థాయి సైక్లింగ్ పోటీలలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికై విజయవాడలో జరిగిన మాస్ సైక్లింగ్ ఈవెంట్లో సిల్వర్ మెడల్ కైవసం చేసుకున్నారు. పోటీలలో ప్రతిభ కనబరిచినందుకు జాతీయ స్థాయి సైక్లింగ్ పోటీలకు జి.వీరేషమ్మ ఎంపిక కావడంతో విద్యా కమిటీ చైర్మన్ డిష్ వెంకటేశ్వర్లుతోపాటు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అభినందించారు.

అధిక ధరలకు పోవుతున్న ఉల్లిగడ్డలు

విశాలాంధ్ర - జిల్లా పరిషత్ కర్నూలు: వ్యవసాయ మార్కెట్లో ఉల్లి గడ్డల ధరలు దిన దినానికి ధరలు పెరుగుతూనే ఉన్నాయి. మంగళవారం వివిధ పంటల ఉత్పత్తులు వచ్చాయి. 573 రైతులు 11305 క్వింటాళ్ల ఉల్లిగడ్డలు మార్కెట్‌కు వచ్చాయి. క్వింటా కనిష్ట ధర రూ.522 మధ్య ధర రూ.3991, గరిష్ట ధర రూ.4619 పలికింది. వేరుశనగ గరిష్ట ధర రూ.6 వేలు, పూల విత్తనాలు రూ.3520, ఆముదము రూ.5805, వాము రూ.15 వేలు, మొక్కజొన్నలు రూ.2239, కందులు రూ.8 వేలు, శనగలు రూ.5500, ఎండు మిరపకాయలు రూ.15555, కొర్రలు రూ.3269, మినుములు రూ.8009, సోయాబీన్స్ రూ.4161, సజ్జలు రూ.2100 చొప్పున వ్యాపాంస్తులు కొనుగోలు చేశారు.

జిల్లా నుండి నలుగురు క్రీడాకారులు ఎంపిక

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : జాతీయ స్థాయి జిమ్నాస్టిక్ పోటీలకు జిల్లా నుండి నలుగురు క్రీడాకారులు ఎంపిక కావడం జిల్లాకు ఎంతో గర్వకారణం అని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాష అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్‌లో ఈ నెల 7 నుండి 10వ తేది వరకు కాకినాడలో నిర్వహించిన ఇంటర్ డిస్ట్రిక్ట్ జిమ్నాస్టిక్స్ కాంపిటీషన్స్‌లో గోల్డ్ మెడల్ సాధించిన నలుగురు క్రీడాకారులు, బ్రాంజ్ మెడల్ సాధించిన ఒక క్రీడాకారిణిని కలెక్టర్ అభినందించి సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో డిఎస్డిఓ భూపతి, జిమ్నాస్టిక్ కోచ్ టి.పవన్ కుమార్ పాల్గొన్నారు.

పెద్ద హ్యాటలో అలుముకున్న విషాద ఛాయలు

విశాలాంధ్ర-హొళగుంద: మండలంలోని పెద్ద హ్యాటలో ఎండియు ఆపరేటర్ వీరభద్రప్ప (37) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. ఎండియు ఆపరేటర్ మృతితో భార్య పిల్లలు కన్నీరు మున్నీరుగా ఏడ్చారు. గ్రామస్తులు మాట్లాడుతూ మృతుడు వీరభద్రప్ప సకాలంలో పరిసర సరుకులు అందించే వాడని అన్నారు. ప్రజలతో మంచిగా వ్యవహరించారని ఎలాంటి అవకతవకలు లేకుండా నిత్యావసర సరుకులు ఇంటి ముందరకార్డు దారులకు సరఫరా చేశారని కొనియాడారు. మృతుడు వీరభద్ర కుటుంబాన్ని ఆదుకోవాలని ఎండియు ఆపరేటర్లు యువరాజ్, ఇలియాస్, బసవ, లక్ష్మీనారాయణ మంగళవారం డిమాండ్ చేశారు. వ్యవసాయ కూలీ బోయ చెన్నకేశవులు (52) అనారోగ్యంతో కర్నూలు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు. గ్రామంలో విషాదఛాయలు అమ్ముకున్నాయి. ఇద్దరు యువకులు మృతి చెందడంతో కుటుంబానికి దిక్కు లేకుండా పోయింది మృతుల బంధువులు రోదించడంతో ప్రజలు కంటీ తడి పెట్టారు. తండ్రులు మరణించడం పట్ల చిన్న పిల్లలు దిక్కుతోచని స్థితిలో నిలబడ్డారు. ఇద్దరు యువకులు మరణించడం వల్ల కుటుంబానికి అవసర లేకుండా పోయిందని, జిల్లా కలెక్టర్ ఆర్థిక సహాయం అందించాలని ప్రజలు డిమాండ్ చేశారు

పింఛన్ స్కీమ్ మెడికల్ బోర్డు ఏర్పాటు

విశాలాంధ్ర - కర్నూలు వైద్యశాల: ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం కొందరి పేషెంట్లకు పెన్షన్ పెంచడానికి అనుమతులు జారీ చేసిందని జీజీహెచ్ పర్యవేక్షకులు డాక్టర్ కె.వెంకటేశ్వర్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీల్ చైర్, బెడ్‌కు మాత్రమే పరిమితమైన పేషంట్లకు, ప్రమాదాలు జరిగిన పేషెంట్‌లు, మస్కులర్ డిస్ట్రోఫీ ఉన్న పేషంట్లకు పెన్షన్ రూ.5 వేల నుంచి రూ.15 వేలకు పెంచడానికి ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. రెండు కాళ్లకు బోదకాలు వ్యాపించిన వారికి, ప్రత్యేక పరిస్థితిలో కిడ్నీ డయాలసిస్ చేసుకునే రోగులకు నిబంధనలు అనుసరించి, కిడ్నీ, కాలేయము, హార్ట్ ట్రాన్స్ ప్లాంట్ చేసుకున్న పేషంట్లకు రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు పెన్షన్ పెంచడం జరిగింది అన్నారు. అందుకోసం కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఎన్టీఆర్ భరోసా పెన్షన్ స్కీమ్ (పథకం- ఆరోగ్య పింఛన్లు) మెడికల్ బోర్డు సర్టిఫికెట్ల జారీ కొరకు మెడికల్ టీం ప్రతి బుధవారము ధన్వంతరి హాల్లో నిర్వహించే బోర్డును సదరం 41లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 వరకు ఈ సర్టిఫికెట్లు అర్హులైన వారికి ఇస్తారని ఆయన తెలిపారు.

జాతీయ జిమ్నాస్టిక్ క్రీడా పోటీలకు ఎంపిక

విశాలాంధ్ర - క్రిష్ణగిరి: కంబాలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యను అభ్యసిస్తున్న హేమంత్ కుమార్ జాతీయ స్థాయి జిమ్నాస్టిక్ క్రీడ పోటీలకు ఎంపికయ్యాడని ఎస్సీ హాస్టల్ వార్డెన్ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం ఆయన స్థానిక ఎస్సి హాస్టల్ పాత్రికేయులతో మాట్లాడుతూ ఎస్సీ హాస్టల్లో ఉంటూ ఉన్నత పాఠశాలలో విద్యను కొనసాగిస్తూ జిమ్నాస్టిక్ క్రీడల పట్ల ఆసక్తి చూపేవాడు అన్నారు. జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన హేమంత్ కుమార్‌ను అభినందించారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

జనరంజక బడ్జెట్

విశాలాంధ్ర - పెద్దకడబూరు : కూటమి ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ జనరంజక బడ్జెట్ అని టిడిపి రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన విలేఖరులతో మాట్లా డుతూ రాష్ట్రపునర్నిర్మాణం, ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపిరి పోసేలా బడ్జెట్ ద్విముక వ్యూహముతో 2024-25 రూపకల్పన జరిగిందన్నారు. ఐదేళ్ల విధ్వంసంతో అప్పుల ఊబిలో చిక్కిన రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపించాలన్న రాష్ట్ర ప్రజల అభిష్టాన్ని, అపూర్వమైన తీర్పుని, అఖండమైన మెజార్టీని గౌరవిస్తూ, రాష్ట్ర ఆర్థిక అవస్థలు తీరుస్తూ ,ఆర్థికానికి చికిత్స చేసి, నవజీవమునింపే సదాశయంతో పక్కా లెక్కలతో పటిష్టమైన ప్రణాళికలతో బడ్జెట్ రూపకల్పన చేశారని గుర్తు చేశారు. ఆరు కోట్ల ఆంధ్రుల భవిష్యత్తు బంగారు మయం చేసిన అసలైన సిసలైన కార్యచరణ భవిష్యత్తుపై ఆశలు చిగురింపజేసిన జన రంజిక బడ్జెట్ కల్పన జరిగిందని ఆయన తెలిపారు.

ర్యాగింగ్‌పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: రాయలసీమ విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ర్యాగింగ్ ఏమాత్రం స్థానం ఉండకూడదని యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య ఎన్‌టికె నాయక్ పిలుపునిచ్చారు. వర్సిటీ సెనేట్ హాలులో ఎన్ఎస్ఎస్ వారి ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన ర్యాగింగ్ వ్యతిరేక అవగాహనా సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తల్లిదండ్రులు ఎన్నో ఆశలతో పిల్లలను విద్యాసంస్థల్లో చేరుస్తారని, ర్యాగింగ్ లాంటి అనవసర విషయాల్లో తలదూర్చి జీవితాలను పాడు చేసుకోవద్దని ఆయన హితవుపలికారు. క్యాంపస్లో సీనియర్ జూనియర్ విద్యార్థులమధ్య సుహృద్భావ వాతావరణం ఉండాలని ఆయన ఆకాంక్షించారు. వర్సిటీ అకడమిక్ అఫైర్స్ డీన్ ఆచార్య ఆర్.భరత్ కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ వెంక టరత్నం, డాక్టర్ విజయుడు, డాక్టర్ నాగచంద్రుడు, శివప్రసాద రెడ్డి పాల్గొన్నారు.

ఐక్యతతో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవాలి

విశాలాంధ్ర - ఆదోని క్రైం: భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని గ్రామ ప్రజలు ఆధ్వర్యంలో ఐక్యమత్యంతో ఏర్పాటు చేసుకోవాలని దళిత ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు ఆరే కల్లు దేవదాస్, బీఎస్పీ రాష్ట్ర నాయకులు మంచాల లక్ష్మీనారాయణ, బి ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు రామతీర్థం అమరేష్, మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.నరసప్పలు అన్నారు. మంగళవారం మంత్రాలయం నియోజకవర్గం, కోసిగి మండలం, సాతునూరు గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించారు. వారు మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహ నిర్మాణం ఏర్పాటు కోసం సాతనూరు గ్రామస్తులందరూ ఐకమత్యంతో విగ్రహం ఏర్పాటు చేసుకొని బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని కొనసాగించాలన్నారు. నాయకులు గద్దం హుసేని, బీఎస్పీ మంత్రాలయం నియోజకవర్గం ఇన్చార్జి జాలవడి సామెల్, ఎమ్మార్పీఎస్ నాయకులు దుర్గప్ప, నరసప్ప, మాజీ సర్పంచ్ గోపాల్, హనుమయ్య పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - ఆదోని రూరల్: 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను జయప్రదం చేయాలని ఓల్డ్ బ్రిడ్జ్ సమీపంలో ఉన్న గ్రంథాలయ అధికారి సుజాత మంగళవారం మీడియాకు తెలిపారు. గ్రంథాలయ వారోత్సవాలు లో భాగంగా ఈనెల 14న చాచా నెహ్రూ జయంతిని పురస్కరించుకొని చిన్నపిల్లలచే వివిధ వేషధారణ దుస్తులుతో ఫ్యాషన్ షో చేయడం జరుగుతుందన్నారు. 15న పుస్తక ప్రదర్శన పుస్తక పఠనం ప్రాముఖ్యతను వివరించడం జరుగుతుందన్నారు. పోటీలు నిర్వహించి, బహుమతులను ప్రధానం చేయడం జరుగుతుందని విజ్ఞప్తి చేశారు.

పేదల కడుపు కొడుతున్న డీలర్ మాకొద్దు

విశాలాంధ్ర-హొళగుంద: హొళగుంద జంగాల కాలనీ ప్రజలకు ఐదు నెలల నుండి డీలర్ నిత్యవసర సరుకులు సక్రమంగా అందించడం లేదంటూ కాలనీ ప్రజలు తహశీల్దార్ సతీష్ కు ఫిర్యాదించడంతో మంగళవారం తాసిల్దార్ సతిష్, డీటీ ముకుందరావు, వీఆర్వో నాగరాజు, మల్లేష్ విచారణ చేపట్టారు. తహశీల్దార్ విచారణ చేస్తున్నప్పుడు కాలనీ ప్రజలు తాము పడుతున్న ఇబ్బందులను వివరించారు. ఏడవ వార్డులో ఉండాల్సిన ప్రభుత్వ చౌక డిపో దుకాణం పదవ వార్డులో ఉండడం వల్ల నెల నెల నిత్యవసర సరుకులు తీసుకోలేకపోతున్నామని ఆరోపించారు. దాదాపు రెండు కిలోమీటర్ల దూరంలో ప్రభుత్వ చౌక డిపో దుకాణం ఉండడం వల్ల వృద్ధులు, దివ్యాంగులు, మూర్ఛ వ్యాధి ఉన్నవారు వెళ్లలేకపోతున్నారని వాపోయారు. డీలర్ అత్యవసర సరుకులు తమకు సక్రమంగా అందించడమే కాక నిర్లక్ష్యంగా చూస్తున్నాడని ఇదేమి పద్ధతి అని ప్రశ్నించారు. ఐదు నెలల నుండి నిత్యవసర సరుకులు అందించకుండా సతాయిస్తున్నాడని తాము కూడా టిడిపి నాయకుల మని అయితే తాము ఎవరి మీద దర్పం చలాయించడం లేదని తమ హక్కు తాము కోరుతున్నామని కాలనీ ప్రజలు విచారణలో తెలిపారు. నిత్యవసరాలు అందకపోవడంతో మార్లమడికి వెళ్లి తీసుకోవస్తున్నామని మరికొన్ని ఎండియు వాహనాల డ్రైవర్లకు బతిమలాడి నిత్యవసరాలు పొందామని అన్నారు. డీలర్ నిత్యవసరాలు అందించక, కాలనీకి ఎం డి యు వాహనం రాక ఎన్నో అవస్థలు పడ్డామని విమర్శించారు. డీలర్ ను మార్చాలని లేకపోతే జంగాల కాలనీలో దుకాణం ఏర్పాటు చేయాలని కాలనీ ప్రజలు డిమాండ్ చేశారు. ఎండియు వాహనంలో తమ పిల్లలకు ఉద్యోగం ఇస్తే అందరికీ నిత్యవసర సరుకులు అందిస్తామని ఏమైనా తేడా వస్తే తమపై కఠిన చర్యలు తీసుకోవచ్చని పేర్కొన్నారు. పేదలకు కడుపు కొడుతున్న డీలర్ మాకు వద్దు అని జంగాలీలు రామాంజిని, జంపన్న రాందాస్, జంబులమ్మ, కొండమ్మ, ఈరమ్మ, చిట్టప్ప, రంగన్నల తోపాటు కాలనీ ప్రజలు తహశీల్దార్ కువిజ్ఞప్తి చేశారు. ఐదు నెలల నుండి నిత్యావసరాలు అందక తీవ్రంగా నష్టపోయామని తమను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సంబంధిత డీలర్, ఎండియు వాహన యజమానిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎండియు వాహనంలో జంగాల యువకులకు ఉద్యోగం కోసం ప్రయత్నిస్తానని లేకపోతే ఎండియు వాహనం కాలనీలో నిత్యవసర సరుకులు అందించడానికి చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. ప్రతి నెల ప్రజలకు అందుబాటులో ఉండి నిత్యవసరకులు సరఫరా చేస్తానని స్పష్టం చేశారు

జగన్ మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - హొళగుంద: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మంగళవారం విజయవాడలో ఎంఎల్ఏ బివిరుపాక్షి మర్యాద పూర్వకంగా కలిశారు. మాజీ ముఖ్యమంత్రి దృష్టికి ఎమ్మెల్యే వీరుపాక్షి ప్రజా సమస్యలు తీసుకువెళ్లారు. వైసీపీ కార్యకర్తలకు నాయకులకు అండంగా ఉంటానని మాజీ ముఖ్యమంత్రి హామీనిచ్చారు. మాజీ ముఖ్యమంత్రి కలిసిన వారిలో వైకాపా నాయకుడు ఎస్కేగిరి హాజరయ్యారు

ఆర్యవైశ్యులకు గుర్తింపు నిచ్చిన టీడీపీదే

విశాలాంధ్ర - బళ్ళారి చౌరస్తా : టీడీపీ ప్రకటించిన నామినేటెడ్ పోస్టుల్లో కర్నూలు నగరానికి చెందిన నంద్యాల నాగేంద్రను డైరెక్టర్‌గా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమీ ప్రభుత్వం నామినేటెడ్ పోస్టుల్లో ఆర్య వైశ్యులకు ప్రాధాన్యత కల్పిస్తూ ఏపీ స్టేట్ ఆర్యవైశ్య కార్పోరేషన్‌లో తనను డైరెక్టర్‌గా నియమించినందుకు నారా చంద్రబాబు నాయుడు, విద్యా శాఖామంత్రి నారా లోకేశ్, రాష్ట్ర మంత్రి టీజీ భరత్‌కు, జిల్లా టీడీపీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కా రెడ్డికు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లుకు కృతఘ్నతలు తెలిపారు.

సేవా గుణాన్ని అలవర్చుకోవాలి : హెచ్‌ఎం

విశాలాంధ్ర - నందవరం: ప్రజలందరూ తమకున్న దానిలో కొంత ఇతరులకు సహాయం చేసే సేవా గుణమును అలవర్చుకోవాలని కనకవీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గౌరమ్మ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కనకవీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రూ.35 వేల విలువచేసే 400 స్టీల్ ప్లేట్లను అదే పాఠశాలలో గణితం ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న నాగేంద్ర కుమార్ విద్యార్థులకు ఉచితంగా అందజేశారు. విద్యార్థులకు ప్లేట్లు అందించి మాట్లాడుతూ దానగుణం చాలా గొప్పదని, డబ్బులు ఉండగానే సరిపోదు అని, సేవ చేసే మనసు ఉండాలని నాగేంద్ర కుమార్ చేసిన సేవలను కొనియాడారు. ఉపాధ్యాయుడు నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ మానవసేవయే మాధవసేవ దృక్పథంతో పేద విద్యార్థులకు సేవ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది జ్ఞాన ప్రకాష్, శివశంకర్, రామాంజినేయులు, వెంకటేష్, రామ్, నాగరాజు, మీనాక్షి, ఈరన్న, రాజశేఖర్, దవళేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

కురువ కార్పొరేషన్ మెంబర్‌గా ఎన్నిక పట్లహర్షం

విశాలాంధ్ర -పత్తికొండ: రాష్ట్ర కురువ కార్పొరేషన్ మెంబర్‌గా పత్తికొండకు చెందిన పర్ల శ్రీనివాసులు ఎన్నిక పట్ల తెలుగు యువత నాయకులు ప్రకాష్, క్రాంతి రవితేజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీనివాసులు మొదటినుండి టీడీపీ అభివృద్ధికి కృషి చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీనివాసులు సేవలను గుర్తించి కార్పొరేషన్ మెంబర్‌గా ఎంపిక చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించిన డీడీ

విశాలాంధ్ర - కౌతాళం : ఆదోని, గౌరవ డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ ప్రభాకర్ రెడ్డి కౌతాళం ఎంపీడీవో కార్యాలయం సందర్శించారు. ఈ సందర్భంగా జీఎస్‌డబ్ల్యూఎస్ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో ప్రస్తుతం జరుగుతున్న పలు కార్యక్రమాలను ఎన్పిసిఐ, ఈ-సర్వీసులు, పెన్షన్ పంపిణీ, స్కిల్ సెన్సస్, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మరియు తదితర అంశాలపై ఎంపిడివో సుబ్బ రాజు, అదనపు కార్యక్రమ అధికారి మాధవ శంకర్ ద్వారా అడిగి తెలుసుకొన్నారు. కార్యాలయపు పరిపా లన అధికారి సత్యన్న, పంచాయతీ కార్యదర్శులు వెంకటేశులు, అబ్దుల్ కరీం, సచివాలయ సిబ్బంది, డిఎల్‌డిఓ కార్యాలయ జూనియర్ అసి స్టెంట్ వీరేష్ పాల్గొన్నారు.

నారాయణలో క్రీడలకు ప్రాముఖ్యత

విశాలాంధ్ర - కర్నూలు రూరల్: విద్యార్థులకు చదువుతో పాటు మానసిక ఉల్లాసం తప్పకుండా ఉండాలని స్కూల్స్ ఏజీఎం అన్వార్ బాష తెలిపారు. స్థానిక మాధవనగర్ నారాయణ పాఠశాల ఈ-కిడ్స్ విభాగం విద్యార్థులకు ప్రిన్సిపల్ మహమ్మద్ ఆల్తఫ్ ఆధ్వర్యంలో నారాయణ ప్రీమియర్ లీగ్ క్రీడలు ఘనంగా జరిగాయి. ఎన్‌పీఎల్ క్రీడా ప్రారంభానికి ముఖ్య అతిధులుగా ఏజీఎం అన్వార్ బాష హాజరయ్యారు. ముందుగా అతిథులు క్రీడా జ్యోతిని వెలిగించగా, చిన్నారులు మార్చ్ పాస్ట చేసి అతిధులకు గౌరవ వందనం చేశారు. అనంతరం ఏజీఎం మాట్లాడుతూ వివిధ క్రీడాంశాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు ప్రజల రోజువారీ జీవితంలో ఆటలను భాగం చేయాలనే ఉద్దేశంతోనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడలకు ప్రాముఖ్యతను ఇస్తున్నాయన్నారు. క్రీడాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు చిల్డ్రన్స్ డే సందర్భంగా చిన్నారులకు బహుమతులు అందజేస్తారు. ఆ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రాధ దవాదనేతే పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, బుధవారం 13, నవంబర్ 2024

రైల్వే ఉద్యోగి విజయ్ కృష్ణపై దాడి

విశాలాంధ్ర-డోన్ : రైల్వే ఉద్యోగి విజయ్ కృష్ణ పై దాడి జరిగింది. సోమవారం రాత్రి అయనపై ఇద్దరు వ్యక్తులు దాడి చేసినట్లు తెలుస్తోంది.డోన్ రైల్వే కార్మికుల యూనియన్ ఎన్నికల్లో మర్రి రాఘవయ్య యూనియన్ వ్యతిరేకంగా పని చేస్తున్నాడనే నేపంతో ఓర్చుకోలేక డోన్‌లో రైల్వే సంఘ్ తప్ప ఇతర ఉద్యోగులు ఎవరు ఉండకూడదని రైల్వే మజ్దూర్ యూనియన్ తరపున మద్దతుగా ఉన్నాడని విజయ్ కృష్ణ దాడి జరిగింది. ఇంటి దగ్గర ఉండగా దాడి చేశారు. ఆయనను ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చారు. విజయ్ కృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు తెలిపారు.

హత్యాయత్నం కేసు నమోదు చేయాలి : విజయ్ కృష్ణపై దాడి చేసిన వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు రాధాకృష్ణ, మండల, పట్టణ కార్యదర్శులు బి.నారా యణ మోట రాముడు, పృథ్వి కుమార్.డోన్ ప్రభుత్వాసుపత్రిలో సోమవారం రాత్రి పరామర్శిం చారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ డోన్‌లో ఒకే ఒక యూనియన్ రైల్వే సంఘ్ మాత్రమే ఉండాలన్న అని నిరంకుశ ఆధ్వర్యంలో ఏ యూనియన్ వ్యతిరేకంగా ఉండకూడదని ప్రశ్నించ కూడదని, ఇతర ఉద్యోగ సంఘాల యూనియన్ల పైన ఇలాంటి భౌతిక దారులు పాల్పడడం హేమమైన చర్య వారు అన్నారు. జాతీయ స్థాయిలో నాయకత్వం వహిస్తున్న మర్రి రాఘవ య్యకు మంచి పేరు ఉంది కానీ ఆయన కుమారుడు మర్రి గోవిందరాజులు ఉద్యోగుల పట్ల ఇలాంటి రౌడీయిజం చేయడం మానుకోవాలని సీపీఐ నాయకులు హితువు పలికారు. ఇలాంటి సంఘటనలు పునరావృతమైతే మర్రి గోవిందా రాజులకు సరైన గుణపాఠం చెబుతామని హెచ్చరిం చారు. రైల్వే ట్రాక్ మెన్ విజయ్ కృష్ణ పైన దాడి చేసిన మర్రి గోవిందరాజులు అతని అనుచరుల మీద అత్యాయత్నం కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు.

ఉద్యాన పట్టు పరిశ్రమలవల్ల ఉపయోగం

విశాలాంధ్ర - డోన్ రూరల్: ఉద్యాన పట్టు పరిశ్రమల వల్ల రైతులకు ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని ఉద్యాన శాఖ అధికారి నాగరాజు అన్నారు. మంగళవారం రోజు గోసానిపల్లి, చింతలపేట రైతు సేవా కేంద్రాల నందు పొలం పిలుస్తుందన్న కార్యక్రమము నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా పట్టు పరిశ్రమ శాఖ అధికారిని జి. పరమేశ్వరి పాల్గొని రైతులకు ఉద్యాన శాఖ, పట్టు పరిశ్రమ శాఖల పథకాలు, ఉపయోగల గురించి వివరించారు. రైతులు ఉద్యాన శాఖ పంటలైన మామిడి చీని ఉల్లి, కూరగాయలతో పాటు కొత్త పంట అయినటువంటి ఆయిల్ ఫామ్ పంటను నీరు పుష్కలంగా ఉన్న రైతులు సాగు చేసుకున్నట్ల యితే మంచి దిగుబడులు సాధించవచ్చు అన్నారు. వ్యవసాయ శాఖ తరపున మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ షఫీ మాట్లాడుతూ రైతులు రబి పంట కాలంలో పప్పు శనగ, జొన్నలు, వేరుశనగ, ఉల్లి పంటలకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద పంట బీమా ప్రీమియం సర్వీస్ సెంటర్ నందు కట్టాలని తెలిపారు.దీని ద్వారా ప్రకృతి వైఫల్యంతో నష్టపోయిన పంటకు పంట బీమా వర్తిస్తుందని రైతులకు తెలిపారు. కార్యక్రమంలో ఉద్యానశాఖ అధికారిని కళ్యాణి, పట్టు పరిశ్రమ మండల అధికారి ప్రసాద్, గ్రామ వ్యవసాయ సహాయకులు మమత, సౌజన్య ఆయా గ్రామా రైతులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ వ్యాధిని అవగాహనతో నియంత్రించవచ్చు

విశాలాంధ్ర - నందవరం : మాచాపురం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ విభాగం సహకారంతో చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ సంస్థ హెచ్ఐవి/ఎయిడ్స్ మరియు సుఖ వ్యాధుల పట్ల మరియు రక్త పరీక్షలపై ఉచిత వైద్య శిబిరం కార్యక్రమానికి సర్పంచ్ కిష్టప్ప, బి.కోటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. అలాగే మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కె.రేవతి మాట్లాడుతూ హెచ్ఐవి వ్యాధి పట్ల వలస కూలీలు, హమాలీ వర్కర్స్, మరియు యువతకు హెచ్ఐవి పట్ల అవగాహన కలిగి ఉండడం వల్ల ఆ వ్యాధికి గురి కాకుండా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ కె.వెంకటేశ్వర్లు, ఎఎన్ఎం సుజాత సిహెచ్‌ఓ, బి.శ్రీలత ఆశాలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఇసుక రీచ్ కోసం వేదవతి నది పరిశీలన

విశాలాంధ్ర-హెరాళగుంద: మండలంలోని కోగిల తోట, ముద్దట మాగి, మార్ల మడకి వద్ద ప్రవహించే వేదావతి నదిని మంగళవారం మైనింగ్ డిడి రవి చందన్ పరిశీలించారు. కొత్త ఇసుక రీచ్ కోసం నదిని పరిశీలించి రెవెన్యూ, పంచాయతీరాజ్ అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత ఇసుక రవా ణా చేసే వాహనాలకు ఉచిత ఇసుక సరఫరా చేసే స్టిక్కర్లు అతికించాలని, ఇసుక ట్రాక్టర్ల పై టార్పాళ్ళు కప్పాలని ఆదేశించారు. తప్పనిసరిగా పంచాయతీ కార్యదర్శి అనుమతి ఉంటే సీసీ రోడ్ల నిర్మాణానికి ఉచిత ఇసుక రవా ణానికి అనుమతినిస్తామని అన్నారు. ముద్దట మాగి వద్దకొత్త ఇసుక రీచ్ కోసం జిల్లా ఉన్నతాధికారులకు నివేదిక సమర్పిస్తామని తాసిల్దార్ సతీష్ పేర్కొన్నారు. మైనింగ్ డిడి వెంటా తాసిల్దార్ సతీష్, ఈ ఓ ఆర్ డి చక్రవర్తి, సర్పంచ్ ఎంకప్ప, గ్రామ కార్యదర్శి రాజ్ కుమార్ , వీఆర్వోలు సురంజినేయ, నాగరాజ్, సర్వేయర్ గోవిందు వైకాపా నాయకుడు రమేష్ పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతను అభినందించిన ఇంచార్జి వీసీ

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్ : నగరంలోని డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీలోని ఉర్దూ శాఖలో అసిస్టెంట్ ప్రొఫెసర్ కాంట్రాక్టుగా పని చేస్తున్న డాక్టర్ ఖాజి అమతుర్ రహీం రాష్ట్ర ఉర్దూ అకాడమీ వారి ఉత్తమ ఉర్దూ ఉపాధ్యాయ అవార్డును సోమవారం విజయవాడలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ అధికారుల ద్వారా అందుకున్నారు. ఈ మేరకు మంగళవారం యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో యూనివర్సిటీ ఇంచార్జి వైస్ ఛాన్సెలర్ ప్రొఫెసర్ పిఎస్ షావలి ఖాన్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.లోకనాథ్ ఆమెను శాలువ, జ్ఞాపిక, ప్రశంసా పత్రంతో సన్మానించారు. ఈ సందర్భంగా ఇంచార్జి వైస్ ఛాన్సెలర్ ప్రొఫెసర్ పిఎస్ షావలి ఖాన్ మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని అవార్డులు అందుకొని యూనివర్సిటీకి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ మహబూబ్ బాష, సిబ్బంది పాల్గొన్నారు.

14 నుండి గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర - పెద్దకడబూరు : ఈ నెల 14 నుండి 20వ తేదీ వరకు ప్రభుత్వ శాఖ గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారిణి ఆశాజ్యోతి తెలిపారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ 14న గ్రంథాలయ వారోత్సవాల వేడుకలను ప్రారంభించి బాలల దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. 15న పుస్తక ప్రదర్శన ఏర్పాటు, 16న గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులు గాడిచర్ల హరిసరోత్తమరావు, అయ్యం వెంకటరమణయ్య, రంగనాథ్, పాతూరి నాగభూషణంలను స్మరించుట, 17, 18న విద్యార్థి విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, క్విజ్ పోటీలు 19న మహిళల దినోత్సవం, 20న వివిధ ఆటలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేసి గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలను నిర్వహిస్తామని ఆమె వెల్లడించారు.

క్రీడా పోటీలకు ఏర్పాటు సిద్ధం చేశాం

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్ : బాలల దినోత్సవ సందర్భంగా ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో అంతర్ పాఠశాలల క్రీడా పోటీలకు సంబంధించి ఏర్పాట్లు సిద్ధం చేశామని ఆ స్కూల్ ప్రిన్సిపాల్ జస్మిత్ కౌర్ తెలిపారు. చిన్న టేకూరు వద్ద ఉన్న ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ లో ఏర్పాటు చేసిన ఆర్గనైజింగ్ కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు. జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ సహకారంతో పాఠశాల విద్యార్థులకు ఫుట్ బాల్, చెస్, హ్యాండ్ బాల్, రైఫిల్ షూటింగ్, వాలీబాల్, త్రో బాల్ క్రీడాంశాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 13వ తేదీన ఫుట్బాల్, చెస్ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 14వ తేదీన హ్యాండ్ బాల్, రైఫిల్ షూటింగ్, త్రో బాల్, వాలీబాల్ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విజేతలకు ట్రోఫీలతో పాటు ప్రోత్సాహ బహుమతులను అందజేసి ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు రామాంజనేయులు మాట్లాడుతూ క్రీడల పట్ల బాలలను ఆసక్తి కలిగించే విధంగా ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు

చురుగ్గా సాగుతున్న అభివృద్ధి పనులు

విశాలాంధ్ర-హెరాళగుంద: హెరాళగుంద పంచాయతీలో అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతున్నాయి. స్థానిక ఆరవ వార్డులో ఉరవకొండ స్వామి మఠం వద్ద కొత్తగా సీసీ రోడ్డు పనులను సర్పంచ్ చలువాది రంగమ్మ, గ్రామ కార్యదర్శి రాజశేఖర్ గౌడ, వార్డ్ మెంబర్లు ముత్తమ్మ, సీనియర్ టిడిపి నాయకుడు రాజా పంపన గౌడ, బిజెపి నాయకుడు జాంటీ వీరేష్ ,ఏఈ యమునప్ప పూజలు చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజశేఖర గౌడ మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ చలువాది రంగమ్మ, ఉప సర్పంచ్ మీనాక్షిఆధ్వర్యంలో పనులు చురుగ్గా సాగుతున్నాయని అన్నారు గ్రామాభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు. రూ.50లతో పల్లె పండుగ పనులు ప్రారంభమయ్యాయి ఎక్కడ మట్టి రోడ్డు లేకుండా చూస్తామని అన్నారు. ప్రజలు రోడ్లను ధ్వంసం చేయకుండా ప్రభుత్వ ఆస్తులుగా గుర్తించి కాపాడుకోవాలని విజ్ఞప్తి చేశారు

శ్రీశ్రీ పెద్ద లక్ష్మమ్మ దేవి, చిన్న లక్ష్మమ్మ దేవికి పూజలు

విశాలాంధ్ర - పెద్దకడబూరు: మండల కేంద్రమైన పెద్దకడబూరులోని గ్రామ దేవతలు శ్రీ శ్రీ పెద్ద లక్ష్మమ్మ దేవి చిన్న లక్ష్మమ్మ దేవికి కార్తీక మాసం శుక్లపక్షం మంగళవారము ఏకాదశి రోజున అమ్మవారులకు మొత్ర అంజినయ్య రామాంజినమ్మ దంపతులు అమ్మవారులకు పట్టు వస్త్రములు ఒడిబియ్యము సమర్పించారు. ఉదయము అమ్మవారులకు విశ్వబ్రాహ్మణ నరసింహాచారి విశ్వబ్రాహ్మణ ఈరన్నచారి అమ్మవారు లకు జలాభిషేకము, వస్త్రాభరణం, కుంకుమార్చన, ఆకు పూజ, దీవ నైవేద్యము సమర్పించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.

అవినీతి ఆరోపణలు రాకుండా విధులు నిర్వహించాలి : ప్రత్యేక అధికారి

విశాలాంధ్ర - మహానంది : ఉపాది పనులలో ఎటువంటి అవినీతి ఆరోపణలు రాకుండా విధులు నిర్వహించాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు, ప్రత్యేక అధికారి జనార్ధన్ రావు సూచించారు. 2023-2024 ఆర్థిక సంవత్సరానికి గాను మహానంది మండలంలో జరిగిన ఉపాధి హామీ పథకం పనులపై ప్రజావేదిక కార్యక్రమం ఎంపిడిఓ మహమ్మద్ దౌల అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా మండలంలో జరిగిన 878 పనులకు రూ.6,17,90,411 ఖర్చు చేసినట్లుగా తెలిపారు. ఈకార్యక్రమంలో జడ్‌పిటిసి మహేశ్వర రెడ్డి,నంద్యాల, ఆత్మకూరు ఎపిడి బాలాజీ నాయక్,అన్వర్ బేగం, జిల్లా విజిలెన్స్ అధికారి షిబా, సామాజిక తనిఖీ బృందం రాష్ట్ర రిసోర్స్ పర్సన్ కాంతయ్య, ఏపిఓ మనోహర్, ఏవో శ్రీనివాస రెడ్డి, ఏఈ రాముడు, ఈసి రామేశ్వర రెడ్డి, డిఆర్‌పిలు, టిఏలు, ఎఫ్ఏలు, తదితరులు పాల్గొన్నారు.

గురు రాఘవేంద్ర విద్యాసంస్థల అధినేతకు ఘన సన్మానం

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్: ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్ ప్రతిష్టాత్మక పురస్కారం అందుకున్న చైర్మన్ దస్తగిరి రెడ్డిని వారు చేస్తున్న సేవా కార్యక్రమాలు మరువ లేనివి అని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు సుబ్బారావు, పుల్లయ్య, డిపి రాజు, తిరుపతి రెడ్డి, చిరంజీవి, ముని, సందీప్, మహేష్ కన్నా, శశికుమార్, కీర్తన, సమ్మర్ బాబు, రాజేష్, పాఠశాల సిబ్బంది కోఆర్డినేటర్ వీరయ్య, రామలింగం, మూర్తి తెలిపారు. ఇండియబుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతిష్టాత్మక పురస్కారం అందుకున్న శ్రీ గురు రాఘవేంద్ర ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ దస్తగిరి రెడ్డి పిఈటి పుల్లయ్య ఆధ్వర్యంలో ఘన సత్కారం. నంద్యాల పట్టణంలోని గురురాజ విద్యాసంస్థ షేక్షావలి రెడ్డి ఆధ్వర్యంలో గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ అధినేత దస్తగిరి రెడ్డి కి ఇండియ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతిష్టాత్మక పురస్కారం అందుకున్న శుభ సందర్భంగా పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుల సమక్షంలో గురు రాఘవేంద్ర ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ దస్తగిరి రెడ్డికి శాలువా పూలమాల జ్ఞాపికలతో గురు రాజా వ్యాయామ ఉపాధ్యాయులు ఘన సత్కారం చేశారు. గురు రాఘవేంద్ర స్వామి ఆశీస్సులతో ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎన్నో చేయాలని కోరారు.

రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులతో సమావేశం

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్: పట్టణంలోని స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం ఉదయం రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులతో మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు సమావేశమయ్యారు. ఆత్మకూరు పట్టణంలో అక్రమ లేఅవుట్‌లపై నెలకొన్న సమస్యల గురించి రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు కమిషనర్ రమేష్ బాబుతో మాట్లాడి రియల్ ఎస్టేట్ రంగంలో ఉన్న సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకున్నారు. ప్రభుత్వ నియమాల ప్రకారం వచ్చే సంవత్సరం జనవరి నుంచి ఏర్పాటు చేసే ప్రతి ఒక్క లేఅవుట్‌కు తప్పకుండా మున్సిపల్ అధికారులతో పర్మిషన్ తీసుకోవాలని, లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కమిషనర్ రమేష్ బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రమేష్ బాబు, కో-ఆప్షన్ సభ్యులు ఎంఏ రషీద్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ రామకృష్ణ, రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు ఆకుల సలాం, జావీద్ బాష, ఫ్రూట్ కలీముల్లా,టపాల్ జాహేద్ అలీ, రేడియం నూర్, మహేబూబ్, కృష్ణమూర్తి, రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జీవితకాల అభ్యసన, అవగాహనపై శిక్షణ కార్యక్రమం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ భవనం నందు ఉల్లాస్ అండర్స్టాండింగ్ ఆఫ్ లైఫ్ లాంగ్ లర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ సొసైటీలోని వాలంటరీ టీచర్లకు ఎంపీడీవో మహబూబ్ ఖాన్ ఆధ్వర్యంలో ఒకరోజు శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ శిక్షణను అడల్ట్ ఎడ్యుకేషన్ అధికారి ప్రతాప్ ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమాన్ని డిఎల్ డిఓ తనిఖీ చేసి తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. ముఖ్యంగా 15-50 ఏళ్ల మధ్య వయస్సు గల చదువురాని నిరక్షరాస్యులకు సాయంత్రం 5 నుంచి 7 గంటల వరకు చదువు నేర్పించడం జరుగుతుందన్నారు. ఆళ్లగడ్డ మండలానికి 65 సెంటర్లు కేటాయించారని, ఒక్కొక్క సెంటర్కు పదిమంది సభ్యులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. సమాజంలోని అందరికీ జీవితకాల అభ్యసన, అవగాహనపై మండల స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించామని వెలుగు ఎపిఎం విజయగోపాల్ తెలిపారు.

14 నుండి గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర - పాములపాడు : మండల కేంద్రంలోని గ్రంథాలయం నందు ఈ నెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారి సివి కృష్ణారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు పోటీ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలని, వారోత్సవాలను మండల ప్రజలు జయప్రదం చేయాలని కోరారు.

రాష్ట్ర కురుబ కార్పొరేషన్ చైర్మన్‌గా కర్నూలు జిల్లా వాసి ఎంపిక

విశాలాంధ్ర -గడివేముల: కర్నూలు జిల్లా వాసి అయిన మాన్వి దేవేంద్రప్పకు రాష్ట్ర కార్పొరేషన్ నామినేట్ పదువుల్లో భాగంగా రాష్ట్ర కురుబ కార్పొరేషన్ చైర్మన్‌గా సీఎం చంద్రబాబు ప్రకటించడం చాలా హర్షించదగ్గ విషయమని జిల్లా కురుబ సంఘం కార్యవర్గ సభ్యుడు కురుబ పాపారాయుడు అన్నారు. మండల కేంద్రమైన గడివేములలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాపారాయుడు మాట్లాడుతూ కర్నూలు ఎంపీ బస్తిపాడు నాగరాజు సహాయ సహకారాలతో ఆదోని నియోజకవర్గ నివాసి అయిన మాన్వి దేవేంద్రప్ప కు రాష్ట్ర కురుబ కురుమ సంఘం కార్పొరేషన్ చైర్మన్‌గా ఎన్నికయ్యాదన్నారు.మాన్వి దేవేంద్రప్ప ఆదోని మార్కెట్ యార్డ్ చైర్మెన్ గా సేవాలందించాడని, కర్నూలు జిల్లా కురుబ సంఘం అధ్యక్షుడుగా పనిచేసారని, టీడీపీ పార్టీ అధికారంలో లేనప్పుడు కష్టకాలం లో ఉన్న కూడా పార్టీని విడవలేదన్నారు. అందుకు నిదర్శంగా రాష్ట్ర కార్పొరేషన్ పదివి దక్కిందాన్నారు. పార్టీ కోసం కష్టపడి, పార్టీని నమ్ముకున్న వాళ్లకు సీఎం చంద్రబాబు ఎప్పుడు మరువరన్నారు. అందుకు నిదర్శనమే ఈ రాష్ట్ర కార్పొరేషన్ పదవి అని అన్నారు. గతంలో కుప్పం నియోజగవర్గం వర్గంలో ఏర్పాటు చేసిన సభలో సీఎం చంద్రబాబు నాయుడు టీటీడీ బోర్డు మెంబెర్‌గా కురుబ కులస్థులకు చోటిస్తామని హామీ ఇచ్చి నేడు మర్చిపోయారన్నారు. ఇప్పటికైనా టీడీపీ పార్టీ తరుపున కురుబ కులస్థులకి ఏమైల్సీ అయిన కల్పిస్తారని ఆశభావం వ్యక్తపరిచారు.

రేపటి నుండి గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర - రుద్రవరం: మండల కేంద్రంలోని గ్రంథాలయంలో ఈనెల 14 నుంచి 20 వరకు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని గ్రంథాలయ నిర్వహకుడు సౌరెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ బాలల దినోత్సవం రోజున గ్రంథాలయ వారోత్సవాలు, 15న పుస్తక ప్రదర్శన, మాదక ద్రవ్యాలపై అవగాహన, పుస్తక పఠనం ప్రాముఖ్యత ,16న గ్రంథాలయ ఉద్యమ కారులైన రంగనాథన్, పాతూరి నాగభూషణం, అయ్యంకి వెంకటర మణయ్య తదితరులను స్మరించడం, 17న కవి సమ్మేళనాలు, సెమినార్లు రచయితల సందేశాలు. 18న చిత్రలేఖనం, వ్యాస రచన, వక్తృత్వ, క్విజ్, క్రీడల పోటీలు. 19న మహి ళలకు వివిధ పోటీలు నిర్వహించుట, రంగవ ల్లిక, అల్లికలు నిర్వ హిస్తామన్నారు. 20న డిజి టల్ గ్రంథాలయాలపై విద్యార్థులకు అవగా హన, సామూహిక స్వీయ పఠనం, గ్రంథాల యాల వారోత్సవాల ముగింపు వేడుకలు ఉంటాయన్నారు.

ఉచిత వైద్య శిబిరాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : ఉచిత వైద్య శిబిరాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలని టిడిపి సీనియర్ నాయకులు ఐవి పక్కిర రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని శ్రీ లలిత సుందరేశ్వరి ఆలయం నందు శాంతిరాం హాస్పిటల్ ఆధ్వర్యంలోని మెగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని టిడిపి కోఆర్డినేటర్ శివరామిరెడ్డి, నాయకులు యు.నరసింహులు తో కలిసి ఆయన ప్రారంభించారు. కంటి సమస్యలపై వివిధ గ్రామాల నుండి వచ్చినవారికి వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించారు. 96 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 28 మందికి శస్త్ర చికిత్స అవసరమని గుర్తించారు. 24 మంది శస్త్ర చికిత్సకు సమ్మతి తెలియజేయడంతో వారిని ఉచిత బస్సులో నంద్యాల శాంతి రాం హాస్పిటల్కు తరలించినట్లు క్యాంప్ నిర్వాహకుడు తిప్పే స్వామి తెలిపారు. త్వరలోనే గుండె సంబంధిత వ్యాధులకు శాంతిరాం హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తామని తెలిపారు.

కనకదాసు ఆశ్రమం, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి స్థలం ఇవ్వాలి

విశాలాంధ్ర-హెరాళగుంద: హెరాళగుందలో 373సర్వే నెంబర్లో 30 సెంట్లు స్థలాన్ని మాదాసి కురువ సంఘానికి ఇవ్వాలని ఆలూర్ మాదాసి కురువ సంఘం కార్యదర్శి పెద్ద హేట మల్లయ్య, మండల మాదాసి కురువ సంఘం అధ్యక్షుడు వంపాపతి మంగళవారం తహశీల్దార్ సతీష్‌కు వినతి పత్రాలు సమర్పించారు. మల్లయ్య మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాల నుండి 30 సెంట్లు స్థలం మాదాసి కురువ సంఘము వారు అనుభవిస్తున్నారని ఇందులో పూజా కార్యక్రమాలతో పాటు వివిధ కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. తాసిల్దార్ 30 సెంట్లు స్థలాన్ని మంజూరు చేస్తే కనకదాస ఆశ్రమం తో పాటు కమ్యూనిటీ హాల్ నిర్మించడానికి ఎంతో అనుకూలమవుతుందని పేర్కొన్నారు. ఆశ్రమం వల్ల ధార్మిక చింతన జరగడమే కాక ప్రజలకు ప్రశాంతత పెరుగుతుందని అన్నారు అలాగే కమ్యూనిటీ హాల్ నిర్మాణం వల్ల సభలు, సమావేశాలు, వివాహ కార్యక్రమాలతో పాటు అనేక సామాజిక కార్యక్రమాలు చేపట్టవచ్చు అని అన్నారు రెవెన్యూ అధికారులు వెంటనే చర్యలు తీసుకొని 30 సెంట్లు స్థలాన్ని మాదాసి కురువ సంఘానికి మంజూరు చేయాలని కోరారు. మాదాసి కురువ సంఘం నాయకులు నెరనికి సోమప్ప పాల్గొన్నారు

విద్యార్థులు విద్యలో రాణించాలి

విశాలాంధ్ర - హెరాళగుంద: హెరాళగుంద కేజీబీవీ స్కూల్‌ను మంగళవారం ఎస్సై బాల నరసింహులు సదర్శించారు. ఎస్సై బాల నరసింహులు మాట్లాడుతూపిల్లలు చదువు యొక్క ప్రాధాన్యత గురించి తెలుసుకోవాలని తమ భవిష్యత్తు బాగుండాలని మాత్రమే తల్లిదండ్రులకు ప్రేమ, బాధ, కష్టంగా ఉన్నా కానీ పిల్లను దూరంగా హాస్టల్లో ఉంచి చదివిస్తారని, అందువల్ల తల్లిదండ్రుల పట్ల ఎంతో ప్రేమతో విద్యార్థులు ఉండాలని కలిసిమెలిసి జీవించాలని కోరారు. ప్రతి ఒక్కరూ చదువుపై ధ్యాస ఉంచి బాగా చదువుకుని తల్లిదండ్రుల కష్టాన్ని మరిచిపోయి గర్వంగా చెప్పుకునేలా మంచి అలవాట్లు, మార్కులు సాధించి ఉన్నత స్థాయికి వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. పిల్లల కొరకు తల్లిదండ్రులు పడే కష్టం గురించి అర్థమయ్యేలా పిల్లలకు వివరించారు. గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్‌ల గురించి తెలిపారు. పరీక్షలలో మంచి మార్కులు సాధించిన విద్యార్థినులకు ఎస్సై బాల నరసింహ నగదు బహుమతులను అందజేశారు. అదేవిధంగా రాబోవు పరీక్షల్లో మంచి మార్కులు తెచ్చుకున్న వారికి విలువైన బహుమతులు అందజేస్తామని అన్నారు. ప్రిన్సిపాల్ దివ్యభారతి, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

ఎలక్ట్రీషియన్లకు శిక్షణ

విశాలాంధ్ర - బళ్ళారి చౌరస్తా: రాష్ట్రంలోని 1.2 లక్షల ప్రైవేట్ ఎలక్ట్రీషియన్లను ఊర్జవీర్ ఎనర్జీ ఎఫిషియన్సీ వారియర్ స్కీమ్ కింద వినియోగించుకోవాలని ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో మంగళవారం స్థానిక విద్యుత్ భవన్‌లో రిజిస్టేషన్ ప్రక్రియ, ఎలక్ట్రీషియన్స్‌కు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సమావేశంలో జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎం. ఉమాపతి, విద్యుత్ తనిఖీ అధికారి అజయ్ బాబు, నోడల్ అధికారి యామిని, ఈఈఎస్ఎల్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ జగదీష్ కుమార్ కమతం పుల్లారెడ్డిలు పాల్గొన్నారు. సందర్భంగా ఎస్ ఈ ఎం. ఉమాపతి మాట్లాడుతూ కేంద్రంతో కలిసి రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని చేపట్టిందని అందులో భాగంగా రిజిస్ట్రేషన్ ఎలక్ట్రిషన్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. కర్నూలు విద్యుత్ భవన్ ఆఫీస్ నందు రిజిస్టేషన్ ప్రక్రియ, ఎలక్ట్రీషియన్స్‌కి ట్రైనింగ్ ఇవ్వడం జరిగిందని తెలిపారు.

ఘనంగా మల్లెలమ్మ తల్లి జాతర

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్ : పట్టణంలోని కప్పల కుంట నందు ఉన్న మల్లేలమ్మ తల్లీ దేవాలయంలో ప్రెసిడెంట్ తిరుపతయ్య ఆధ్వర్యంలో మేదర్లందరూ కలిసి మల్లెలమ్మ తల్లి జాతరను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ జాతరను ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో రెండో మంగళవారం నాడు దప్పు తాళాలతో డ్రమ్స్ మోతలతో ఆత్మకూరులో ఉన్న మేదరులందరూ కలిసి తమ కులదేవత అయిన మల్లెలమ్మ తల్లికీ బలిదానంగా పొట్టేళ్లను అర్పించి తమ కుల దేవత ఆశీస్సులు ఎల్లవేళలా తమ పిల్ల, పాపాలపై ఉండాలని కోరుకుంటూ మనస్ఫూర్తిగా పూజించుకున్నారు. కమిటీ మెంబర్లు చిన్న మంగయ్య, శంకర్, సిద్దయ్యఅందరూ పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - వెలుగోడు : పట్టణంలోని గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఈనెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు నిర్వహిస్తున్నామని వెలుగోడు గ్రంథాలయ అధికారిని సుమలత తెలిపారు. 14వ తేదీన గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభ వేడుకలు, బాలల దినోత్సవం, 15 తేదీన పుస్తక ప్రదర్శన ఏర్పాటు, మాదకద్రవ్యాల పై అవగాహన, పుస్తక పఠన ప్రాముఖ్యతను తెలియజేస్తామని, 16వ తేదీన గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులను స్మరించుకొనుట, 17వ తేదీన కవి సమ్మేళనం, సెమినార్లు, రచయితల సందేశాలు, 18వ తేదీన పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు చిత్రలేఖనము వ్యాసరచన క్విజ్ మరియు వక్తృత్వ, క్రీడల పోటీలు , 19వ తేదీన మహిళలకు వివిధ కార్యక్రమంలో పోటీలు నిర్వహించుట, 20వ తేదీ డిజిటల్ గ్రంథాలయాలపై విద్యార్థులకు అవగాహన, సామూహిక స్వీయ పఠనము, ముగింపు గ్రంథాలయం వారోత్సవాల ముగింపు వేడుకలు నిర్వహించడం జరుగుతుంద

పంటలకు పంటల బీమా చేయించుకోవాలి

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : పంటలకు ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించాలని మండల వ్యవసాయ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి, పట్టు పరిశ్రమ శాఖ అధికారి అరుణ లు అన్నారు. మండలంలోని కురుకుంద, కొట్టాల చెరువు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ రబీ పంటలకు సంబంధించి మినుము, వరి, శనగ, జొన్న, వేరుశనగ, ఉల్లి పంటలకు ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించాలని కోరారు.